క్లుప్తంగా

జీపీ రికార్డులు పక్కాగా ఉండాలి



నాగిరెడ్డిపేట(ఎల్లారెడ్డి) : సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా గ్రామంలో పారిశుధ్య పనులను పకడ్బందీగా నిర్వహించాలని నాగిరెడ్డిపేట ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రభాకర చారి సూచించారు. నాగిరెడ్డిపేట మండలంలోని గోలిలింగాల జీపీని తనిఖీ చేశారు. మొక్కలు నాటారు. జీపీ కార్యదర్శి తిరుపతి, ఫీల్డ్‌అసిస్టెంట్ లింగం గౌడ్, నాయకులు శ్రీనివాస్ పాల్గొన్నారు.

వార్డుల్లో చైర్‌పర్సన్ పర్యటన



కామారెడ్డి టౌన్ : జిల్లా కేంద్రంలోని 21, 4, 5వ వార్డులో మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం ఇందుప్రియ అధికారులతో కలిసి గురువారం పర్యటించారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రధానంగా సానిటేషన్, త్రాగునీరు సమస్యలను పరిష్కరించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ కమిషనర్ సుజాత, కౌన్సిలర్లు లావణ్య, జహీరా బేగం, శివ కృష్ణమూర్తి, మమత, చంద్రశేఖర్‌రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

నేడు సీపీఎస్ ఉద్యోగులు నిరసనలో పాల్గొనాలి

కామారెడ్డి టౌన్ : కొత్త పెన్షన్ ఉద్యోగుల పాలిట ఆగస్టు 23 తేదీ చీకటి రోజని సీపీఎస్ ఉద్యోగులు శుక్రవారం బ్లాక్‌డేగా జరుపుకోవాలని తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కుంట ఎల్లారెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలో మాట్లాడారు. జిల్లాలోని అన్ని శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, టీచర్లు భోజన విరామ సమయంలో నిరసన తెలపాలన్నారు. సాయంత్రం కలెక్టరేట్ ఎదుట నిరసనలో పాల్గొనాలన్నారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాణాల భాస్కర్ రెడ్డి, కోశాధికారి చింతల లింగం, జిల్లా ఉపాధ్యక్షులు మోహన్ పాల్గొన్నారు.

బస్సులు సకాలంలో నడపాలని ధర్నా



రాజంపేట : కాలేజీ విద్యార్థుల కోసం సకాలంలో బస్సులు నడపాలని కోరుతూ గురువారం ఆర్గొండ గ్రామంలో కాలేజీ విద్యార్థులు రాస్తారోకో చేశారు. సమారు 2 గంటల పాటు రాస్తారోకో నిర్వహించగా ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది. స్థానికుల ద్వారా విసయం తెలుసుకున్న ఎమ్మెల్యే మదన్ మోహన్ కామారెడ్డి డిపో మేనేజర్‌తో ఫోన్‌లో మాట్లాడి విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరినట్లు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్రప్రణీత్ రెడ్డి తెలిపారు. అనంతరం డిపో మేనేజర్‌కు వినతిపత్రం అందజేసినట్లు ఎర్ర ప్రణీత్ రెడ్డి తెలిపారు.

దీక్షకు తరలిన కార్మికులు

కామారెడ్డి టౌన్ : ఎన్‌పీడీసీఎల్‌లో పనిచేస్తున్న అన్‌మ్యాన్డ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద చేపడుతున్న నిరాహారదీక్షకు జిల్లా కేంద్రం నుంచి కార్మికులు గురువారం ప్రత్యేక వాహనంతో తరలివెళ్లారు.

ఈడీ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



కామారెడ్డి టౌన్/ఎల్లారెడ్డి : హైదరాబాద్‌లో ఈడీ కార్యాలయం ముట్టడి కార్యాక్రమానికి జిల్లా కాంగ్రెస్ నేతలు గురువారం తరలివెళ్లారు. గన్‌పార్క్ నుండి ఈడీ ఆఫీస్ వరకు ర్యాలీగా తరలివెళ్లి ఈడీ కార్యాలయం ముట్టడిలో పాల్గొన్నారు. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు, జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్‌తో పాటు డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్‌రావు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే శ్రీనివాస్, జిల్లా నాయకులు పాల్గొన్నారు.





పిట్లంలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



బీబీపేటలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ నాయకులు



భిక్కనూరులో నిరసన తెలుపుతున్న నాయకులు

రుణమాఫీ పేరుతో మోసం

రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ పేరుతో మోసం చేసిందని బీఆర్‌ఎస్ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా గురువారం మండల కేంద్రాల్లో ధర్నాలు నిర్వహించారు. – సాక్షి నెట్‌వర్క్



నిజాంసాగర్‌లో బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతుదీక్షలో పాల్గొన్న జెడ్పీ మాజీచైర్మన్ దఫేదార్ రాజు



రాజంపేటలో బీఆర్‌ఎస్ నాయకుల ధర్నా



మాచారెడ్డిలో ధర్నా చేస్తున్న నాయకులు



బాన్సువాడలో ధర్నాకు నస్రుల్లాబాద్ నుంచి వెళ్తూ..



దోమకొండలో తహసీల్దార్‌కు వినతిపత్రమిస్తూ..

విద్యార్థులకు ఇంటర్ విద్య కీలకం

బాన్సువాడ : విద్యార్థుల జీవితంలో ఇంటర్ విద్యనే కీలకమని జిల్లా నోడల్ అధికారి షేక్ సలాం అన్నారు. గురువారం బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్రెషర్స్ పార్టీ నిర్వహించారు. బాన్సువాడ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివిన ముగ్గురు విద్యార్థులు నీట్‌లో ర్యాంకులు సాధించారని, ఇద్దరు విద్యార్థులు ఇంజనీర్‌లో, డీఈఈసీఈటీలో స్టేట్ ఫస్ట్ ర్యాంకు, స్టేట్ 8వ ర్యాంకు, టాప్ 100లో ఆరుగురు విద్యార్థులు టాపర్లుగా నిలిచారని గుర్తు చేశారు. అధ్యాపకులు శివకుమార్, అబ్దుల్ జలీల్, యాదగౌడ్, స్వరూప్,



మాట్లాడుతున్న నోడల్ అధికారి సలాం

అబ్దుల్ హాఫీజ్, మహ్మద్ ఇక్బాల్, నరేష్, మహేష్, దయానంద్, జమల్‌ఖాన్ తదితరులు ఉన్నారు.

క్రీడాకారులకు దుస్తుల పంపిణీ



భిక్కనూరు : మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన 15 మంది రన్నింగ్ క్రీడాకారులకు సమాచార హక్కు చట్టం జిల్లా ప్రతినిధి గంగళ్ల రవీందర్ గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రన్నింగ్‌లో రాణిస్తున్న వీరికి ప్రోత్సాహకంగా ఏకరూప దుస్తులను అందజేశానన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం శ్రీనాథ్, ఉపాధ్యాయుడు తమ్మళి రాజు, పీడీ నర్సింహారెడ్డి, యువజన సంఘాల ప్రతినిధులు బండి ప్రవీణ్, గజ్జివేణు, రాజు, భరత్ పాల్గొన్నారు.

పథకాలపై ప్రచారం చేయాలి



భిక్కనూరు : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ఇంటింటా ప్రచారం చేయాలని బీజేపీ మండల ఇన్‌చార్జి శ్రీధర్‌రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని జంగంపల్లిలో బీజేపీ కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ బలపర్చిన అభ్యర్థులనే గెలిపించాలన్నారు. కామారెడ్డి ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డిని ఆదర్శంగా తీసుకుని బీజేపీ అభ్యర్థులు గెలవాలన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు ఉప్పరి రమేష్, ప్రధాన కార్యదర్శి అత్తెల్లి తిర్మలేష్, జంగంపల్లి అధ్యక్షుడు కుమ్మరి నరేందర్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

వర్షాలు కురవాలని పూజలు



పిట్లం(జుక్కల్) : మండలం బుర్నాపూర్ గ్రామానికి చెందిన 108 మంది భక్తులు 54 బైక్‌లపై ర్యాలీగా గురువారం బయలుదేరి వర్షాలు కురవాలని హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. బుర్నాపూర్ గ్రామ హనుమాన్ దేవాలయం నుంచి మొదలైనయాత్ర కొండగట్టు వరకు కొనసాగుతుందన్నారు. వర్షాలు కురవాలని ఈ యాత్ర చేస్తున్నామన్నారు.

శ్రీ రమా సత్యనారాయణస్వామి ఆలయ వార్షికోత్సవం



కామారెడ్డి అర్బన్: కామారెడ్డి పట్టణం పాతదేవునిపల్లి శ్రీరమా సత్యనారాయణస్వామి ఆలయ 14వ వార్షికోత్సవం గురువారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. స్వామివారికి అభిషేకం, విశేషపూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అర్చకులు బి శ్రీనివాస్‌రావు, మాజీ సర్పంచ్ నిట్టు వెంకటరావు, గ్రామాభివృద్ధి సంఘం అధ్యక్షుడు మర్కంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.

తండాల్లో ఘనంగా తీజ్ వేడుకలు



మాచారెడ్డి : మండలంలోని బ్రాహ్మణపల్లి, సోమారం పేట తండాల్లో గురువారం గిరిపుత్రులు తీజ్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పెళ్లి కాని ఆడపిల్లలు ఒకపొద్దు ఉంటూ నిష్ఠతో గోధుమలను నాన బెట్టి తొమ్మిది రోజుల పాటు గోధుమలపై నీళ్ల పోసి మొలకెత్తిన గోధుమ కుదుళ్లతో బతుకమ్మ ఆడి నిమజ్జనం చేశారు.

క్యాసంపల్లిలో..



కామారెడ్డి అర్బన్ : శ్రావణమాసంలో గిరిజనులు ఇష్టంతో జరుపుకునే తీజ్ ఉత్సవం మెలకల పండ్లను గురువారం మండలంలోని క్యాసంపల్లి తండాల్లో నిర్వహించారు. గోధుమ, వరి మొలకల బుట్టలను యువతులు భక్తిశ్రద్ధలతో పాటలు పాడుతూ నృత్యాలు చేశారు.

ప్రతిఒక్కరూ మొక్కలను సంరక్షించాలి



సదాశివనగర్‌లో మొక్కలు నాటుతున్న విద్యార్థులు



లింగంపేటలో మొక్కలు నాటుతున్న అధికారులు

'ఏక్ పేడ్ మా కే నామ్' కార్యక్రమంలో భాగంగా ప్రతిఒక్కరూ అమ్మ పేరుతో ఒక మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించాలని అధికారులు పేర్కొన్నారు. గురువారం ఆయా మండలాల్లో మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్నారు. – సాక్షి నెట్‌వర్క్



నాగిరెడ్డిపేటలో ఫారెస్ట్ అధికారులు..



బోర్లం జెడ్పీ హైస్కూల్‌లో..



కొయ్యగుట్ట గురుకుల పాఠశాలలో..



టేక్రియాల్ జిల్లా పరిషత్ స్కూల్‌లో..

నీరు నిల్వ లేకుండా చూసుకోవాలి



కిషన్‌నాయక్ తండాలో రక్తనమూనాలు సేకరిస్తున్న వైద్యసిబ్బంది



రామారెడ్డిలో..

రామారెడ్డి : ఇంటి పరిసరాల్లో నీటి నిల్వ లేకుండా చూసుకోవాలని రామారెడ్డి ప్రభుత్వ వైద్యాధికారి సురేశ్ పిలుపునిచ్చారు. రామారెడ్డి గ్రామంలోని ఎస్సీ వసతి గృహంలో గురువారం వైద్య శిబిరం నిర్వహించారు. 43 మంది విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. డాక్టర్ సురేష్ విద్యార్థులకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. కాచి వడగట్టిన నీటినే తాగాలని సూచించారు. వార్డెన్ జైపాల్, వైద్యసిబ్బంది జార్జ్, జానకమ్మ, గంగమణి తదితరులున్నారు.

నిజాంసాగర్‌లో..

నిజాంసాగర్(జుక్కల్) : ప్రభుత్వ ఆరోగ్యకేంద్రంతో పాటు పల్లె దవాఖానాలు, ఆరోగ్య ఉప కేంద్రాల్లో డెంగీ మలేరియా వ్యాధులకు సంబంధించిన కిట్లు అందుబాటులో ఉన్నాయని పీహెచ్‌సీ వైద్యుడు రోహిత్ కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో మాట్లాడారు. ఆరోగ్య ఉప కేంద్రాల్లో, పల్లెదవాఖానాల్లో వైద్యసిబ్బంది అందుబాటులో ఉండాలన్నారు. ప్రతి ఇంటికి వెళ్లి జ్వర సర్వే చేయాలన్నారు. నీటి తొట్టెల్లో నీళ్ల నిలువ ఉండకుండా చూడాలన్నారు.

లింగంపేటలో..

లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని బాయంపల్లి కిషన్‌నాయక్ తండాలో గురువారం మండల వైద్యాధికారి హిమబిందు ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న 40మందికి పరీక్షలు చేశారు. లింగంపేట మండల కేంద్రంలోని 5, 9వ వార్డులో సర్వే నిర్వహించామన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఫరీదాబేగం, సిబ్బంది యాదగిరి, ల్యాబ్ టెక్నీషియన్ శుభాష్ తదితరులున్నారు.

అర్హులైన రైతులకు రుణ మాఫీ



సదాశివనగర్(ఎల్లారెడ్డి) : అర్హులైన ప్రతి రైతుకు పంట రుణం మాఫీ వర్తిస్తుందని ఏఈవో శ్రీనివాస్ నాయక్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని ధర్మారావ్‌పేట్‌లో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు రుణ మాఫీ వర్తిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు జనార్దన్ రెడ్డి, నాగరాజు, రాజేందర్ రావు, బల్‌రాం తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సిబ్బందికి సన్మానం



లింగంపేట(ఎల్లారెడ్డి) : మండలంలోని భవానీపేట సబ్‌స్టేషన్‌లో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందిని గురువారం గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బదిలీపై వచ్చిన లైన్‌మన్ పాండుతో పాటు జేఎల్‌ఎం నుంచి ఏఎల్‌ఎంగా పదోన్నతి పొందిన రాజును సన్మానించారు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్‌స్పెక్టర్ జగదీశ్వర్, గ్రామ పెద్దలు మహేందర్, సాయిలు, మాజీ సర్పంచ్ పండరి పాల్గొన్నారు.

కామారెడ్డిలో 'వృక్ష రక్షాబంధన్'

కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల క్లైమేట్ స్మార్ట్ గ్రీన్ క్యాంపస్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం 'వృక్ష రక్షాబంధన్' వినూత్న కార్యక్రమం నిర్వహించారు. క్లబ్ బీఎస్సీ బోటనీ, ఫారెస్ట్రీ విద్యార్థులు పర్యావరణ హిత పదార్థాలు, పుష్పాలు, పత్రాలు ఉపయోగించి ఆకర్షణీయమైన రాఖీలు తయారు చేశారు. మొక్కలు, చెట్లు మనిషికి మేలే చేసేవేనని కళాశాల ప్రిన్సిపల్ కే విజయ్‌కుమార్, క్లబ్ చైర్మన్ పి దినకర్ అన్నారు. కళాశాల ప్రాంగణంలోని వృక్షాలకు పర్యావరణ రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో బోటనీ, ఫారెస్ట్రీ అధ్యాపకులు శ్రీవల్లి, శ్రీలత, స్వాతి, సుచరన్, ప్రవీణ్, అధ్యాపకులు శ్రీనివాస్‌రావు, రాములు, అంకం జయప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



వృక్ష రక్షాబంధన్‌లో పాల్గొన్న విద్యార్థులు

పత్తి పంటకు పచ్చ దోమల బెడద



మద్నూర్(జుక్కల్) : రైతులు సాగు చేసిన పత్తి పంటకు పచ్చ దోమల బెడదతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పత్తి పంట ఏపుగా పెరిగిందని ఇప్పటికే తెగుళ్ల కారణంగా రెండుసార్లు మందులు పిచికారి చేశామని రైతులు వాపోయారు. పంటలో విపరీతంగా పచ్చదోమ, ఆకుమడత పురుగు పెరిగిపోయిందని రైతులు మందులు స్ప్రే చేస్తున్నారు.

ఫిల్టర్‌బెడ్ సందర్శన



బాన్సువాడ : బాన్సువాడ మున్సిపల్ చైర్మన్ జంగం గంగాధర్, ఇన్‌చార్జి కమిషనర్ శ్రీహరి రాజు గురువారం ఫిల్టర్‌బెడ్‌ను సందర్శించారు. మంజీర నుంచి ఫిల్టర్‌బెడ్‌కు మంచినీటి సరఫరా అవుతుండడం, ఫిల్టర్ చేసే విధానాన్ని పరిశీలించారు. ఫిల్టర్‌లో ఇసుకను మార్చాలని, పట్టణానికి తాగునీటి సమస్య లేకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. సిబ్బంది సతీష్, రవీందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఘనంగా ఇలియాస్ జన్మదిన వేడుకలు

భిక్కనూరు : యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మహ్మద్ ఇలియాస్ బర్త్‌డేను గురువారం కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్వీ గార్డెన్‌లో కేక్‌ను కోసి పంచిపెట్టారు. పెద్ద ఎత్తున పటాకులు కాల్చారు. ప్రభుత్వ సలహాదారు షబ్బీర్‌అలీ మాదిరిగానే ఆయన తనయుడు ఇలియాస్ కూడా కార్యకర్తలకు అండగా ఉంటున్నారన్నారు. కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి, నాయకులు నర్సింహారెడ్డి, నీల అంజయ్య, నవీన్ రెడ్డి, కమ్మరి లక్ష్మీనారాయణ, శ్రీరాం వెంకటేశ్, కర్నాల శ్రీనివాస్, సిద్దాగౌడ్, సాయిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్/కామారెడ్డి అర్బన్/దోమకొండ : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ గంజ్ హాస్కూల్‌లో



భిక్కనూరులో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నేతలు

విద్యార్థులకు హాకీ స్టిక్స్, బ్యాడ్మింటన్ బ్యాట్స్, వాలీబాల్‌ను పంపిణీ చేశారు. ప్రభుత్వ ఆస్పత్రి వద్ద అన్నదానం చేశారు. పట్టణ అధ్యక్షుడు పండ్ల రాజు, మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ వనిత తదితరులున్నారు. దేవునిపల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పండ్లు, బిస్కెట్లు చేశారు. దోమకొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పండ్లు పంపిణీ చేశారు. మాజీ జెడ్పీటీసీ సభ్యుడు తిర్మల్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్, అనంత్‌రెడ్డి పాల్గొన్నారు.

సంక్షిప్తం

విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు



కామారెడ్డి అర్బన్ : కామారెడ్డి జిల్లా విశ్రాంత ఉద్యోగుల సంఘం, హైదరాబాద్ మెడివిజన్ ఆస్పత్రి ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి పరీక్షల శిబిరం నిర్వహించారు. వైద్యులు 50 మంది విశ్రాంత ఉద్యోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు నిట్టు విఠల్‌రావు, ప్రతినిధులు మల్లేశం, సీహెచ్ అర్జున్‌రావు తదితరులున్నారు.

పశువైద్య శిబిరం

తాడ్వాయి(ఎల్లారెడ్డి) : మండలంలోని ఎండ్రియల్‌లో గురువారం మెగా పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్యుడు రహీం అక్తర్, ప్రేం కుమార్ గ్రామంలోని సుమారు 150 పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహణ, నట్టల నివారణ మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డైరీ అధ్యక్షుడు శివాజీరావు, కామారెడ్డి అసిస్టెంట్ సూపర్‌వైజర్ రాజు, వెంకటేష్, విజయ్, మనోజ్, నరేష్, రైతులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేను కలిసిన కాంగ్రెస్ నాయకులు



సదాశివనగర్ (ఎల్లారెడ్డి): ఎమ్మెల్యే మదన్ మోహన్ రావును గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం నిర్విరామంగా కృషి చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. మదన్ మోహన్ రావుకు మంత్రి పదవి ఇస్తే నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు లింగాగౌడ్, మండలాధ్యక్షుడు సంగారెడ్డి, ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు మద్దెల బాగయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు సంపత్ గౌడ్ ఉన్నారు.

లింక్‌లు ఓపెన్ చేయవద్దు

పెద్దకొడప్‌గల్(జుక్కల్) : ఫోన్లలో వచ్చే అనవసరమైన లింక్‌లను ఓపెన్ చేయవద్దని ఎస్సై మహేందర్ తెలిపారు. గురువారం మండల కేంద్రంలో ప్రజలకు సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సిబ్బంది వెంకటేష్, సంజీవ్ రెడ్డి, మౌనిక పాల్గొన్నారు.

దాదీజీ ప్రకాశమణికి నివాళి



కామారెడ్డి అర్బన్ : ప్రజాపిత బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ఓంశాంతి కామారెడ్డి కేంద్రంలో గురువారం దాదీజీ ప్రకాశ మణి పుణ్యతిథి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్వమానవ శాంతి కోసం దీదీ ప్రకాశమణి చేసిన కృషిని ఇన్‌చార్జి జయదీదీ వివరించారు.

వధువుకు పుస్తెమెట్టెల వితరణ

తాడ్వాయి (ఎల్లారెడ్డి) : మండలంలోని ఎండ్రియాల్ గ్రామానికి చెందిన గుండ్రెడ్డి రాజిరెడ్డి అనసూయ కూతురు పెళ్లి సందర్భంగా కరీంనగర్ డెయిరీ ఆధ్వర్యంలో కల్యాణమస్తు పథకం కింద పుస్తె మెట్టెలను అందజేశారు. జిల్లా మేనేజర్ సాయికుమార్, సూపర్‌వైజర్ సాయిలు తదితరులున్నారు.